# 77- ఖననం - దానికి సంబంధించిన ఆదేశాలు

عن عقبة بن عامر رضي الله عنه قال: **(( ثلاث ساعات كان رسول الله ﷺ ينهانا أن نصلّي فيهنّ أو نقبر فيهن موتانا: حين تطلع الشمس بازغة حتى ترتفع، وحين يقوم قائم الظهيرة حتى تميل الشمس، وحين تضيّف الشمس للغروب حتى تغرب))**

ఉఖ్బా బిన్ ఆమిర్ ﷺ కథనం: మూడు వేళల్లో నమాజు చేయటాన్ని, మేము మా శవాలను ఖననం చేయుటను ప్రవక్త ﷺ నివారించేవారు. (1) సూర్యుడు ఉదయిస్తున్నప్పుడు మరియు పూర్తిగా పైకి వచ్చే వరకు ఉండే వేళ. (2) మట్టమధ్యాహ్నం సూర్యుడు తల మీది నుండి వాలె వరకు. (3) సూర్యుడు క్రుంకినప్పుడు. అతడు పూర్తిగా ఆస్తమించే వరకు. (ముస్లిం).

عن ابن عمر رضي الله عنه **(( أن النبي ﷺ كان إذا أدخل الميت القبر قال: بسم الله وبالله وعلى ملّة رسول الله))**

ఇబ్ను ఉమర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త ﷺ శవాన్ని సమాధిలో దించేటప్పుడు "బిస్మిల్లాహి వబిల్లాహి వ అలా మిల్లతి రసూలిల్లాహ్" (అల్లాహ్ పేరుతో, అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం, ప్రవక్త ﷺ మతాన్ననుసరించి (సమాధిలో పెడుతున్నాను)) చదివేవారు. (తిర్మిజి).

عن أنس ﷺ قال: **((شهدنا بنت رسول الله ﷺ. ورسول الله ﷺ جالس على القبر. فرأيت عينيه تدمعان، فقال: هل فيكم أحدٌ لم يقارف الليلة؟ فقال أبو طلحة: أنا، قال: فانزل في قبرها، فنزل في قبرها فقبرها))**

అనసు ﷺ కథనం, ప్రవక్త ﷺ కూతురిని దహనం చేయుటకు వెళ్ళినప్పుడు మేము పాల్గొన్నాము. ప్రవక్త ﷺ ఓ సమాధి ప్రక్కన కూర్చున్నారు. ఆయన కళ్ళ నుండి అశ్రువులు కారుతుండగా నేను చూశాను. "**ఈ రాత్రి మీలో తమ భార్యతో సంభోగించని వారెవరైనా ఉన్నారా?**" అని ప్రవక్త ﷺ అడిగారు. నేనున్నాను ప్రవక్తా అని అబూ తల్హా రజియల్లాహు అన్హు అన్నారు. "**ఆమెను (నా కూతుర్ని) దహనం చేయుటకు మీరు సమాధిలో దిగండి**" అని ఆయన్ని ఆదేశించారు ప్రవక్త ﷺ. (బుఖారి).

## విశేషాలుః

1- సూర్యుడు ఉదయిస్తున్నప్పటి నుంచి పైకి వచ్చే వరకు, మిట్టమధ్యానం నుంచి కొంచెం ప్రక్కకు వాలే వరకు. ఆస్తమించుటకు కొంచం ముందు నుండీ (పూర్తిగా ఆస్తమించే వరకు) శవాలను దహనం చేయుట నివారించబడింది.

2- శవాన్ని సమాధిలో దించేవారు "బిస్మిల్లాహి వబిల్లాహి వ అలా మిల్లతి రసూలిల్లాహ్" అనుట ధర్మ సాంప్రదాయం.

3- స్త్రీని సమాధిలో తనకు "మహ్రమ్" కానివారు కూడా దించవచ్చును. (మహ్రమ్ అంటేః వివాహ నిషిద్ధత బంధుత్వం గల పురుషుడు).